కళాఉత్సవ్ పోటీలు

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 23: జిల్లాలోని విద్యార్థులకు కళాఉత్సవ్ పోటీలు నిర్వహించనున్నట్లు డీఈవో రాజేందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. డ్యాన్స్, లోకల్ మ్యూజిక్, ఇంటర్ నేషనల్ మ్యూజిక్, థియేటరీ, విజువల్ ఆర్ట్స్, ట్రెడిషనల్ స్టోరీ టెల్లింగ్ పోటీలు ఉంటాయని, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. ఒక స్కూల్ నుంచి ఒక కాన్సెప్ట్‌లో ఒక టీం, వ్యక్తిగతంగా మాత్రమే పాల్గొనాలని పేర్కొన్నారు. మండల స్థాయి పోటీలు 27లోపు నిర్వహించి, ప్రతిభ కనబర్చిన వారిని జిల్లా స్థాయికి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో మొదటి ముగ్గురిని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేసి, అక్కడ ప్రతిభ కనబర్చిన వారిని జాతీయ స్థాయికి పంపుతారని తెలిపారు. జాతీయ స్థాయిలో మొదటి బహుమతి రూ.25 వేలు, ద్వితీయ రూ.20వేలు, తృతీయ రూ.15 వేలు అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలి

ములుగురూరల్, సెప్టెంబర్23 : ములుగులోని సమ్మక్క-సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంలో బీఏలో స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలని ఎగ్జామినేషన్ కంట్రోలర్ తుకారాం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 3న స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. బీఏ హానర్స్ ఇంగ్లిష్‌లో 24, ఎకనామిక్స్‌లో 23 సీట్లు ఖాళీ ఉన్నాయని వివరించారు. అర్హులైన విద్యార్థులు 9959090799 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

ఐటీఐల్లో ప్రవేశానికి..

ఏటూరునాగారం/కాటారం : ఏటూరునాగారం, వాజేడుతోపాటు పాటు కాటారం ఐటీఐల్లో ఈ విద్యా సంవత్సరం ఖాళీలను భర్తీ చేసేందుకు ఐదో విడుత ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాళ్లు జగన్‌మోహన్ రెడ్డి, భిక్షపతి వేర్వేరు ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25 నుంచి 28 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎలక్ట్రీషియన్, డ్రాఫ్ట్స్‌మెన్, డీజిల్ మెకానిక్, వెల్డర్, ఫిట్టర్ ట్రేడుల్లో సీట్లు ఖాళీ ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.

విశ్వకర్మ పథకానికి..

భూపాలపల్లి రూరల్ : విశ్వకర్మ పథకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సిద్ధార్థరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. చేతి వృత్తులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పథకాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. ఆసక్తి, చేతి వృత్తులపై ఆధారపడిన కుటుంబాలు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

29న కంటి వైద్య శిబిరం

ములుగురూరల్, సెప్టెంబర్ 23 : జంపన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 29న ములుగు జిల్లాకేంద్రంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ నాయకులు భూక్యా జంపన్న సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లోని శంకర కంటి దవాఖానకు చెందిన వైద్యులు, సిబ్బందితో నిర్వహించే ఈ శిబిరానికి కంటి సమస్యలతో బాధపడుతున్న వారు వచ్చి చికిత్స పొందాలని సూచించారు. పత్తిపల్లి రోడ్డులో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు శిబిరం ఉంటుందని పేర్కొన్నారు. వివరాలకు 9676977278, 040-23456600 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★ We are Hiring **PHARMACIST** (B.Pharmacy /M.Pharmacy). Fresher/ Experienced, PCI Certificate Must. Receptionist with 1Year experience (Min) Anaesthesia Technician with 2 Years experience(Min) Send your Resume to koorapatiads@gmail.com for more information Cont: **7337222096**.

NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

ములుగు కలెక్టర్ టీఎస్ దివాకర

వినతులను స్వీకరిస్తున్న ములుగు కలెక్టర్ దివాకర

ములుగురూరల్, సెప్టెంబర్ 23 : ప్రజావాణికి వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు సత్వరమే పరిష్కరించాలని ములుగు కలెక్టర్ టీఎస్ దివాకర ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో రెవెన్యూ శాఖ సమస్యలపై 34, పింఛన్ల కోసం 6, ఇందిరమ్మ ఇండ్ల కోసం 2, రుణాల మంజూరు కోసం 6, ఇతర శాఖలకు సంబంధించి 25 కలిపి మొత్తం 73 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ప్రజావాణి, గిరిజన దర్బార్‌లో ప్రస్తుత దరఖాస్తులతో పాటు పెండింగ్ దరఖాస్తులను అధికారులు వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జీ అదనపు కలెక్టర్ సంపత్‌రావు, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన కల్పించాలి

తల్లీబిడ్డలు సంపూర్ణ పోషకాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై అధికారులు అవగాహన కల్పించాలని కలెక్టర్ టీఎస్ దివాకర అన్నారు. కలెక్టరేట్‌లో వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో పాటు శిశు సంక్షేమ శాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పిల్లలకు పీహెచ్‌సీల్లో వైద్య పరీక్షలు నిర్వహించి, పోషకాహారంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. రెండు శాఖల అధికారులు ఐదేళ్ల లోపు పిల్లలను గుర్తించి వారి ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. సమావేశంలో డీడబ్ల్యూవో శిరీష, డీఎంహెచ్‌వో అప్పయ్య, డిప్యూటీ డీఎంహెచ్‌వో విపిన్, సీడీపీవోలు, అంగన్‌వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మిర్చి పారిశ్రామిక క్లస్టర్ ఏర్పాటు చేయాలి

మంగపేట : ఏటూరునాగారం ప్రాంతంలో మిర్చి పారిశ్రామిక క్లస్టర్, ఎండు మిర్చి కోల్డ్ స్టోరేజ్ నిర్మాణానికి చొరవ చూపాలని జాతీయ మిర్చి టాస్క్‌ఫోర్స్ సభ్యుడు నాసిరెడ్డి సాంబశివరెడ్డి కోరారు. ఈ మేరకు కలెక్టర్‌ను కలిసి సుగంధ పుస్తకం బహూకరించి, వినతిపత్రం అందజేశారు. జిల్లాలో మిర్చి సాగు విస్తారంగా చేస్తున్నారని, అయితే, పండిన మిర్చిని వరంగల్‌కు తరలించాలంటే రవాణా ఖర్చుల భారం రైతులపై పడుతున్నదన్నారు. ఎండుమిర్చి నిల్వ కోసం కనీసం ఐదు వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉన్న శీతల గిడ్డంగి నిర్మాణానికి చొరవ చూపాలని కలెక్టర్‌ను కోరారు. మిర్చి పారిశ్రామిక, ప్రాసెసింగ్ క్లస్టర్ ద్వారా స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయని చెప్పారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో షేక్ మొయినుద్దీన్, కటుకూరి సాంబశివరావు ఉన్నారు.

గ్రీవెన్స్ దరఖాస్తులపై ప్రతి వారం సమీక్ష

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్‌శర్మ

కాటారం : కలెక్టర్ రాహుల్‌శర్మకు వినతి పత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నేత శ్రావణ్

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 23 : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై ప్రతి వారం సమీక్ష నిర్వహిస్తామని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వాటి పరిష్కారానికి ఆయా శాఖల అధికారులకు ఎండార్స్‌మెంట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలతో వచ్చిన ప్రజలకు అధికారులు జవాబుదారీగా ఉండాలన్నారు. ప్రజావాణి, హైదరాబాద్ ప్రజాభవన్ నుంచి వచ్చిన 49 దరఖాస్తులపై ప్రతి సోమవారం అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహిస్తామన్నారు. మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షించాలని ఆదేశించారు. జిల్లా నలుమూల నుంచి ధరణి, రుణమాఫీ సమస్యలతో పాటు ఇతర సమస్యలపై 70 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

కాటారం : కాటారం పంచాయతీ పరిధిలో చెరువులను అన్యాక్రాంతం చేస్తున్న వారిపై శాశ్వాపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాహుల్ శర్మకు బీఆర్ఎస్ నేత జక్కు శ్రావణ్‌కుమార్ వినతిపత్రం అందజేశారు. తిమ్మనకుంట స్థలాన్ని స్థానికుల వినతి మేరకు గత కలెక్టర్ భవేశ్‌మిశ్రా మినీ స్టేడియం నిర్మాణానికి ప్రతిపాదించగా ఆ నిర్మాణం జరుగకపోవడంతో రోజురోజుకూ స్థలం ఆక్రమణకు గురవుతున్నదన్నారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే, మినీ స్టేడియం నిర్మాణానికి గత కలెక్టర్ రూ.30లక్షలు మంజూరు చేశారని, ఆ నిధులు ఏమయ్యాయో ప్రజలకు తెలియజేయాలన్నారు. కాగా, కాటారం డివిజన్ పరిధి కాటారం, మహదేవపూర్, పలిమెల, మహాముత్తారం, మల్హార్ మండలాల్లో మద్యం అధిక ధరలకు విక్రయిస్తున్నారని కలెక్టర్‌కు సామాజిక కార్యకర్త రామిళ్ల రాజబాబు ఫిర్యాదు చేశారు.


కలెక్టరేట్ ఎదుట విద్యార్థుల తల్లిదండ్రులు

ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలి

ములుగు, సెప్టెంబర్23(నమస్తేతెలంగాణ) : విద్యాబద్ధులు చెప్పాల్సిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు విధులకు హాజరు కాకపోవడంతో విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. సదరు ఉపాధ్యాయుడిపై ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే.. తాడ్వాయి మండలం జంగవాయిగూడెం ఎంపీపీఎస్‌లో సుమారు 40మంది విద్యార్థులుండగా ఇద్దరు ఉపాధ్యాయులు విధులు నిర్వర్తించాల్సి ఉంది. అయితే, ఒక ఉపాధ్యాయుడితో మాత్రమే పాఠశాలను కొనసాగిస్తున్నారు. మరో ఉపాధ్యాయుడు ఎండీ అబిద్‌అలీని పాఠశాలకు కేటాయించినప్పటికీ డీఈవో కార్యాలయంలో డిప్యూటేషన్ వేయించుకొని విధులు నిర్వర్తిస్తున్నాడు. ఆయన స్థానంలో తాడ్వాయిలో పనిచేసే భాస్కర్ అనే ఉపాధ్యాయుడిని కొన్ని రోజుల వరకు విద్యాశాఖ అధికారులు నియమించగా ఐదు నెలల క్రితం ఉద్యోగోన్నతిపై ఆయన బదిలీ అయ్యారు. ప్రస్తుతం ఒకే ఉపాధ్యాయుడు ఉండడంతో పూర్తి స్థాయిలో విద్య అందడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు జీ సరిత, జీ సుజాత, జీ రాణి, సీహెచ్ సరిత, టీ మహేశ్వరీ, సారేశ్వర్‌రావు, జీ నర్సింగరావు, ఆర్ స్వరూప తదితరులు కలెక్టర్‌ను కలిసి సమస్యను వివరించారు. మూడేళ్లుగా అబిద్‌అలీ విధులకు హాజరు కావడం లేదని తెలిపారు. దీనిపై తాడ్వాయి ఎంఈవో సాంబయ్యను వివరణ కోరగా అబిద్‌అలీని డీఈవో డిప్యూటేషన్‌పై జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో విధులు కేటాయించారని, అక్కడ ఉపాధ్యాయుడి కొరత ఉన్న విషయం వాస్తవమేనని తెలిపారు.

బైక్ అదుపుతప్పి డెలివరీబాయ్ మృతి

దినేశ్ (ఫైల్)

చిట్యాల, సెప్టెంబర్ 23 : బైక్ అదుపు తప్పి డెలివరీ బాయ్ మృతి చెందిన ఘటన మండలంలోని జడలపేట గ్రామ శివారు భీష్మనగర్‌లో జరిగింది. కొత్తపేట గ్రామానికి చెందిన మధురకవి దినేశ్(24) మండల పరిధిలో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం రాత్రి విధులు ముగించుకొని మండల కేంద్రం నుంచి గ్రామానికి తోటి డెలివరీ బాయ్స్‌తో కలిసి వస్తున్నాడు. ఈ క్రమంలో జడల్‌పేట శివారు భీష్మనగర్ వద్ద ఎదురుగా వస్తున్న కారు లైట్‌కు బైక్ అదుపుతప్పి మిషన్ భగీరథ ఎయిర్‌వాల్వ్‌కు ఢీకొనగా బలమైన గాయాలయ్యాయి. మిత్రులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి పరకాలలోని ఓ ప్రైవేట్ దవాఖానకు అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హనుమకొండకు తీసుకెళ్తుండగా గూడెప్పాడు వద్ద మృతిచెందాడు. మృతుడి తండ్రి దామోదరస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు.

మెగా లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

చిట్యాల (మొగుళ్లపల్లి), సెప్టెంబర్ 23 : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 28న నిర్వహించే మెగా లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మొగుళ్లపల్లి మండల పారా లీగల్ వలంటీర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రాజీ పడదగిన కేసులు, సివిల్, క్రిమినల్ కేసులు, ఎక్సైజ్, భార్యాభర్తల, యాక్సిడెంట్ కేసులను రాజీద్వారా పరిష్కరించుకోవాలన్నారు.

డీజిల్ దొంగలపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 23 : ఆర్టీసీ ప్రైవేట్ బస్సుల్లో డీజిల్ దొంగిలిస్తున్న కేతపాప మహేశ్, భూక్యా రాజు, పైడాకుల రమేశ్‌పై చర్యలు తీసుకోవాలని తరాల రామకృష్ణ సోమవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎం కొత్తపల్లి గ్రామానికి చెందిన తాను ఆదివారం రాత్రి భూపాలపల్లి జాతీయ రహదారి పక్కన ఉన్న బస్సు క్లీనింగ్ సెంటర్ వద్ద బస్సును పార్క్ చేశానన్నారు. రాత్రి 12 గంటల సమయంలో క్లీనింగ్ సెంటర్‌లో పనిచేస్తున్న కేతపాప మహేశ్, భూక్యా రాజు బస్సు ట్యాంకులోంచి డీజిల్ తీస్తుండగా అక్కడికి వెళ్లిన తాను వారిని ప్రశ్నించడంతో క్షమించాలని ప్రాధేయపడ్డారని తెలిపారు. ఈ విషయంపై బస్సు క్లీనింగ్ సెంటర్ యజమాని రమేశ్‌ను అడుగగా తనకు తెలియదని అంటున్నాడని తెలిపారు. రమేశ్‌ను నమ్మి బస్సులను క్లీనింగ్‌కు ఇస్తున్నామని, కానీ వారు డీజిల్ దొంగిలిస్తూ నష్టం కలిగిస్తున్నారన్నారు. రామకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

చిన్న కాళేశ్వరం పనుల అడ్డగింత

రైతులతో మాట్లాడుతున్న అధికారులు

కాటారం, సెప్టెంబర్ 23 : మండలకేంద్రంలో కొనసాగుతున్న చిన్న కాళేశ్వరం పనులను రైతులు సోమవారం అడ్డుకున్నారు. గారెపల్లి కొత్త చెరువుపై కాంట్రాక్ట్ నిర్వాహకులు జేసీబీతో జంగిల్ క్లియరెన్స్ పనులు చేస్తుండగా రైతులు అడ్డుకొని పరిహారం ఇవ్వకుండా పనులు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న డీఈ ఉపేందర్, ఏఈలు వెంకన్న, తిరుపతి, ఆర్ఐ వెంకన్న అక్కడికి వెళ్లి రైతులతో మాట్లాడారు. పరిహారం విషయమై ఎన్నోసార్లు మభ్యపెట్టారని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం కలెక్టరేట్‌లో జరిగే సమావేశంలో పరిహారం అందని రైతుల విషయం కలెక్టర్‌కు తెలుపుతామని రైతులకు అధికారులు హామీ ఇచ్చారు. రైతులు మల్లయ్య, సురేశ్, రాజయ్య పాల్గొన్నారు.

కాళేశ్వరంలో వైన్ షాప్‌ల తనిఖీ

కాళేశ్వరం, సెప్టెంబర్ 23 : కాళేశ్వరం గ్రామంలోని రెండు వైన్ షాపులను సోమవారం కాటారం ఆబ్కారీ శాఖ ఎస్సై కిష్టయ్య తనిఖీ చేశారు. వైన్ షాపుల్లో ఆదివారం బీర్‌లో ఫంగస్ రావడంతో మద్యం ప్రియులు యాజమానులతో గొడవకు దిగిన విషయం తెలిసిందే. దీంతో ఆయన షాప్‌లో ఉన్న బీర్లు, రికార్డులకు పరిశీలించారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

కొత్త లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలి

కృష్ణకాలనీ : భూపాలపల్లి డిపో ఎదుట నిరసన తెలుపుతున్న కార్మికులు

కృష్ణకాలనీ, సెప్టెంబర్ 23 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా కొత్తగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ నాయకుడు, ఎస్‌డబ్ల్యూఎఫ్ భూపాలపల్లి డిపో సెక్రటరీ రవి, సీఐటీయూ జిల్లా జాయింట్ సెక్రెటరీ ఆకుదారి రమేశ్ డిమాండ్ చేశారు. ఆర్టీసీ డిపో ఎదుట నల్ల బ్యాడ్జిలతో కార్మిక సంఘాల జేఏసీ నాయకులు నిరసన, కారల్‌మార్క్స్ కాలనీలో సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో రవి, రమేశ్ మాట్లాడారు. పాత కార్మిక చట్టాలను తీసివేసి, కేంద్ర ప్రభుత్వం కార్మిక కుటుంబాల పొట్టగొట్టేలా నాలుగు లేబర్ కోడ్స్‌ను తీసుకువచ్చారన్నారు. ఇవి అమలైతే కార్మికులు ప్రస్తుతమున్న రక్షణలన్నీ కోల్పోయి, పూర్తిగా యాజమాన్యాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి పనిచేయాల్సి వస్తుందన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇస్తూ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఇప్పటికైనా కేంద్రం కొత్త చట్టాలను విరమించుకోవాలన్నారు. లేకుంటే దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. జేఏసీ నాయకులు సెగ్గం సమ్మయ్య, డీ రాజయ్య, కార్మికులు బీ రాజేందర్, కొమురయ్య, ఋషి, స్వామి, సీఐటీయూ నాయకులు వెలిశెట్టి రాజయ్య, గడప శేఖర్, కార్మికులు శంకర్, అబ్బాస్, నవీన్, జ్ఞానేశ్వరి గోమాత, రజిత పాల్గొన్నారు.

లేబర్ కోడ్ ప్రతుల దహనం

ఏటూరునాగారం : కార్మిక చట్టాలను కేంద్రం రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్‌లను పార్లమెంట్‌లో ఆమోదించడంపై సీఐటీయూ నాయకులు మండిపడ్డారు. మండల కేంద్రంలో సోమవారం నిరసన చేపట్టి, కోడ్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దావూద్ మాట్లాడుతూ కార్మిక వర్గానికి కేంద్రం తీవ్ర నష్టం చేసిందన్నారు. లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని సమ్మెలు చేస్తున్నా కేంద్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. దీంతో బ్లాక్‌డే ప్రకటించి, ప్రతులను దహనం చేసినట్లు తెలిపారు. నాయకులు మంచాల రామారావు, కూనపల్లి వెంకటేశ్వర్లు, పెయ్యల కృష్ణ, లక్ష్మయ్య, వాసం పెంటయ్య, నాయిని కృష్ణ, లింగమూర్తి, చింతనాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

పచ్చదనాన్ని పెంచేందుకు కృషి చేయాలి : సింగరేణి జీఎం

మొక్క నాటుతున్న సింగరేణి జీఎం సయ్యద్ హబీబ్ హుస్సేన్

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 23 : మొక్కలు నాటి పచ్చదనం పెంపునకు కృషి చేయాలని సింగరేణి భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హబీబ్ హుస్సేన్ అన్నారు. సోమవారం రామప్పకాలనీ ఆవరణలో స్వచ్ఛ పక్వడా 4.0 కార్యక్రమం నిర్వహించగా ఆయన హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ వృక్ష జాతిని పెంచాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. స్వచ్ఛపక్వడా 4.0లో భాగంగా సుమారు 5 వేల మొక్కలు నాటేందుకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. ఎస్‌వోటు జీఎం కవీంద్ర, ఏజీఎం జ్యోతి, సీఎంవో పద్మజ, సివిల్ డీజీఎం రవికుమార్, ఏరియా అధికార ప్రతినిధి కావూరి మారుతి, ఎన్విరాన్‌మెంట్ ఆఫీసర్ పోషమల్లు, డీవైపీఎం క్రాంతికుమార్, ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ జోగా బుచ్చయ్య పాల్గొన్నారు.

'ఆ అడుగులు చిరుతవి కావు'

ములుగురూరల్, సెప్టెంబర్23 : ములుగు మండలంలోని మదనపల్లి శివారు పత్తిచేనులో సోమవారం ఉదయం చిరుతపులి అడుగులు కనిపించాయని, గ్రామంలోకి మళ్లీ చిరుత పులి వచ్చిందని కొందరు గ్రామస్తులు సోషల్ మీడియా వేదికగా పోస్టు చేయగా అవి చిరుతవి కాదని ములుగు ఎఫ్ఆర్వో డోలి శంకర్ తెలిపారు. పత్తిచేనులో చిరుత పులి పాద ముద్రలుగా ఫొటోలు తీసిన పోస్టు చేసినవి కుక్క అడుగులని తెలిపారు. గ్రామస్తులు వదంతులను నమ్మవద్దని సూచించారు. ఈ నెల 3న గ్రామంలో చిరుత సంచరించిందని, ఆ సమయంలో గుర్తించిన పాద ముద్రలు చిరుతవి కాగా, ప్రస్తుతం గ్రామస్తులు ఫొటోలు తీసినవి మాత్రం కుక్కవేనని తెలిపారు.

గెలుపొందిన జట్లతో సీసీఎఫ్, డీఎఫ్‌వో

అటవీ శాఖ క్రీడల్లో ములుగు జిల్లా ప్రతిభ

గోవిందరావుపేట, సెప్టెంబర్ 23 : కాళేశ్వరం జోనల్ పరిధిలోని మంచిర్యాలలో ఈ నెల 21, 22 తేదీల్లో జరిగిన జోనల్ లెవల్ ఫారెస్టు స్పోర్ట్స్ మీట్‌లో ములుగు జిల్లా ఫారెస్టు అధికారులు ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు పస్రా రేంజ్ అధికారి మాధవీ శీతల్ సోమవారం తెలిపారు. క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్‌తో పాటు ఇతర క్రీడల్లో గెలుపొంది సీసీఎఫ్ డాక్టర్ ప్రభాకర్, డీఎఫ్‌వో రాహుల్ కిషన్ జాదవ్ చేతుల మీదుగా పతకాలను అందుకున్నట్లు పేర్కొన్నారు. ఈ పోటీల్లో ములుగు జిల్లాతో పాటు కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల జట్లు పాల్గొన్నాయని వివరించారు.

మోనూ ప్రకారం భోజనం అందించాలి

పలిమెల, సెప్టెంబర్ 23 : విద్యార్థులకు ప్రతి రోజూ మెనూ ప్రకారం భోజనం అందించాలని ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని పంకెన కేజీబీవీ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి సూచనలు చేశారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్లాస్టిక్‌పై అవగాహన కల్పించారు. అలాగే గ్రామంలో ప్రజలు, మహిళా సంఘాలకు ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలపై వివరించారు. కార్యక్రమాల్లో ఎంపీవో ప్రకాశ్‌రెడ్డి, కేజీబీవీ ప్రత్యేకాధికారి మహేశ్వరి, పంచాయతీ కార్యదర్శి సల్మాన్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

మహదేవపూర్, సెప్టెంబర్ 23 : సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అంబటపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి రఘురామన్ ప్రజలకు సూచించారు. సోమవారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మండలంలోని పెద్దంపేట, అంబటపల్లిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ప్రజలను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఈవో సోనాజీ, హెల్త్ సూపర్‌వైజర్ మాషూక్ అలీ, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

'అభివృద్ధికి పెసా కమిటీలు కృషి చేయాలి'

ఏటూరునాగారం, సెప్టెంబర్ 23 : ఏజెన్సీ గ్రామాల అభివృద్ధికి పెసా కమిటీలు కృషి చేయాలని ఐటీడీఏ ఏపీవో భీంరావు కోరారు. ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం పెసా మొబిలైజర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ సభలు నిర్వహించుకునే అధికారం పెసా కమిటీలకు ఉందన్నారు. గ్రామ సభ తీర్మానాలను 29 శాఖల అధికారులు అమలు చేసే బాధ్యత ఉందన్నారు. చట్టాలను రక్షించుకోవాలని సూచించారు. పీవో ఉత్తర్వులను అనుసరించి అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో పెసా జిల్లా కో ఆర్డినేటర్ ప్రభాకర్, ఆర్‌టీఎఫ్‌ఆర్ డీటీ వెంకన్న, పెసా కమిటీ ములుగు జిల్లా అధ్యక్షుడు ముత్యాలరావు, కార్యదర్శి వజ్జ రాజు, మండల బాధ్యులు ఇర్ప రాజు, ఇండ్ల సమ్మయ్య, నరేంద్ర, పాయం రాకేశ్, ఆలం రవి, నవీన్, రంజిత్ కుమార్, 112 పంచాయితీల మొబిలైజర్లు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

ములుగురూరల్, సెప్టెంబర్ 23 : ప్రయాణికుల రవాణా కష్టాలను తెలుసుకునేందుకు మంగళవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వరంగల్-2 డిపో మేనేజర్ జోత్స్న సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణికులు ఉదయం 11